# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

## ములుగు
## జయశంకర్ భూపాలపల్లి

మంగళవారం 28 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 28, 2023

MULUGU
JAYASHANKAR BHUPALPALLY

పేజీలు : 12
PAGES


## యుద్ధం చేయాలంటే కత్తి ఇవ్వాల్సిందే..

- సీతక్క తల్లిదండ్రులకు పోడు పట్టా
- ములుగులో వందశాతం గెలుపు బీఆర్ఎస్‌దే..
- కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీని తెరిపిస్తాం
- ఏటూరునాగారంలో బస్‌డిపో ఏర్పాటు చేస్తాం
- ముల్లకట్ట నుంచి అకినేపల్లి మల్లారం వరకు గోదావరి కరకట్ట నిర్మాణం
- యువత కోసం స్పోర్ట్స్ కాంప్లెక్స్
- కొండాయి బ్రిడ్జి, రోడ్లు
- ఏటూరునాగారం రోడ్డు షోలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కొంగు చాచి ఓట్లు అడుగుతున్నా అవకాశం ఇవ్వండి
- ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి

12లో



ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పక్కన అభ్యర్థి బడే నాగజ్యోతి, మంత్రి సత్యవతి రాథోడ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు



ఏటూరునాగారం రోడ్‌షోకు భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు

# అభివృద్ధి జరగాలంటే నాగజ్యోతిని గెలిపించండి

## గాడిదకు గడ్డి వేసి ఆవుకు పాలు పిండితే ఎలా?

రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ములుగు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలను కోరారు. సోమవారం ఏటూరునాగారం మండలకేంద్రంలో నిర్వహించిన రోడ్డు షోలో ఆయన మాట్లాడారు. గాడిదకు గడ్డి వేసి ఆవుకు పాలుపిండితే ఎలా అని, గత ఎన్నికల్లో చేసిన తప్పు మళ్లీ చేయొద్దని కోరారు.ములుగు నియోజకవర్గ పెండింగ్ సమస్యలను నాగజ్యోతి తన దృష్టికి తీసుకొచ్చారని, ఆమెను గెలిపిస్తే తప్పనిసరిగా పరిష్కరిస్తామన్నారు. కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీని తెరిపించే పూచీ తనదేనని హామీ ఇచ్చారు. ఏటూరునాగారంలో బస్‌డిపో, ముల్లకట్ట నుంచి అకినేపల్లి మల్లారం వరకు గోదావరి కరకట్ట, యువత కోసం స్పోర్ట్స్ కాంప్లెక్స్ సైతం నిర్మిస్తామన్నారు. కొండాయికి రోడ్డు, బ్రిడ్జి నిర్మిస్తామని, గోదావరి ముంపు ప్రాంత వాసులకు మోడల్ కాలనీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. యుద్ధం చేయాలంటే కత్తి ఇవ్వాలని, కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

- ములుగు, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ)/ ఏటూరునాగారం



రేగొండ : ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

## అభివృద్ధి చేసిన అవకాశమివ్వండి

-3లో

- ప్రజలే నా బలం.. బలగం.. పాలకుడిని కాదు.. సేవకుడిని..
- సంక్షేమ పథకాలు ఇచ్చిన బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి
- ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు
- భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి
- రేగొండ, గోరికొత్తపల్లి మండలాల్లో ప్రచారం



## కాంగ్రెస్ వస్తే మళ్లీ వలసలే..

### గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం

- ధరణి లేకుంటే భూములకు భద్రత ప్రశ్నార్థకం
- పెరిగిన భూముల ధరలు మళ్లీ పతనం
- కరెంటు లేకుంటే గణనీయంగా తగ్గిపోనున్న సాగు విస్తీర్ణం
- ఎత్తిపోతల పథకాలకు మంగళం?
- ధైర్యంగా బతుకుతున్న రైతులు ఆగం
- అన్నిరంగాలు.. అందరిపైనా ప్రభావం

మధ్య పేజీలో

## నేడు నగరానికి సీఎం కేసీఆర్



కేఎంసీ మైదానంలో సభా వేదిక పనులు



కేఎంసీ గ్రౌండ్‌ను పరిశీలిస్తున్న చీఫ్ విప్ దాస్యం, మేయర్ సుధారాణి

- కేఎంసీ మైదానంలో వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభ
- లక్ష మందితో సభ నిర్వహణకు ప్లాన్
- సభా ప్రాంగణంలో ఏర్పాట్లు పూర్తి
- ఎల్‌బీ కళాశాలలో హెలిప్యాడ్ సిద్ధం
- పరిశీలించిన చీఫ్ విప్ దాస్యం, ఎమ్మెల్యే నన్నపునేని

2